'నమస్తే' బ్యూరోకు పరామర్శ

ప్రకాశ్‌రావును పరామర్శిస్తున్న నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్/ బోయినపల్లి, మార్చి 25 : నమస్తే తెలంగాణ దినపత్రిక కరీంనగర్ బ్రాంచి మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు తల్లి సావిత్రిబాయి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించింది. సోమవారం వారి స్వగ్రామమైన తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామ పరిధిలోని నైనివారిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉదయం ప్రకాశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులను నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపరేషన్స్ జీఎం సీహెచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పరామర్శించారు.



గర్శకుర్తిలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, మార్చి 25: ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ఉన్న మన సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని గర్శకుర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, ఉప్పరమల్యాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల దైవ దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జడ్పీటీసీ పుల్కం అనురాధానర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు పుల్కం గంగన్న, చిప్ప చక్రపాణి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

తెలంగాణచౌక్, మార్చి 25: కాంగ్రెస్ పార్టీ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవాలని చూస్తున్నదని, అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు పార్లమెంట్ సీట్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవుల ఇవ్వాలన్నారు. భారత్ జోడో యాత్రలో బీసీ, ఎస్సీలకు 90 శాతం రాజకీయ పదవులు ఇస్తామని పార్టీ నేత రాహుల్ గాంధీ ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం రాష్ట్ర స్థాయిలో ఎస్సీ, బీసీలకు 90 శాతం రాజకీయ పదవులను కేటాయించాలన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మేకపోతుల బండ్లతో భక్తులు

నల్లగొండలో శకటోత్సవం

తిమ్మాపూర్ రూరల్, మార్చి 25 : నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శకటోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఎడ్ల బండ్లు, వాహనాలతో గుట్ట చుట్టూ తిరిగి మొక్కలు అప్పజెప్పారు. శకటోత్సవంలో మేకపోతుల బండ్లు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తిమ్మాపూర్ సీఐ స్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GUNTHA SANTOSH, R/o. 8-178/1, Gollapally, Jagityal, TS, have Changed My Name as GUNTHA SANTHOSH KUMAR, S/o. Jagannatham.
NT-311781

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

హుజూరాబాద్ టౌన్, మార్చి 25: హుజూరాబాద్ మండలంలోని 19 గ్రామాల్లో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద (ఇన్ హౌస్) 14వ విడుత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డీఆర్డీవో శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు, ఏపీవో సకాలంలో రావాలని పేర్కొన్నారు.

వైభవంగా చండీ హోమం

కరీంనగర్ రూరల్, మార్చి 26: నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం చండీ హోమం నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చండీహోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. రాత్రి సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ఊయల సేవతో పాటు విశేష హారతి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో కేరింతలు కొడుతున్న యువతులు

క్యాంపు కార్యాలయంలో మహిళా అధికారులతో కలిసి నృత్యం చేస్తున్న కలెక్టర్

నగరంలో హోలీ వేడుకల్లో ఎంపీ సంజయ్

ఆనందోత్సాహాలతో హోలీ

- సంబురాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- రంగులు చల్లుకొంటూ సందడి చేసిన యువతీయువకులు

కమాన్‌చౌరస్తా/ కలెక్టరేట్/ తెలంగాణ చౌక్/ హుజూరాబాద్‌టౌన్, /సైదాపూర్/ చిగురుమామిడి, /శంకరపట్నం/ చొప్పదండి/ వీణవంక/ కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్, మార్చి 25: హోలీ వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. ఇందులో భాగంగా, జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లు, మండలాల్లోని గ్రామాల్లో యువత, చిన్నా పెద్దా అందరూ వేడుకల్లో పరస్పరం రంగులు చల్లుకొంటూ సందడి చేశారు. ఉదయం నుంచే ఉత్సాహంతో అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధుల్లోకి వచ్చారు. రంగులు పూసుకొంటూ కేరింతలు కొట్టారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, ఆమె భర్త దీపాంక్ సత్పతి, కుటుంబ సభ్యులు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వివిధశాఖల జిల్లా అధికారులు, టీఎన్జీవో నాయకులు, క్యాంపు, పలు కార్యాలయాల సిబ్బంది, నగరవాసులు, ప్రముఖులు పాల్గొన్నారు. భగత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ సునీల్ రావు, ఆయన సతీమణి అపర్ణ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పలువురు స్థానికులు, నాయకులు మేయర్‌కు రంగులు పులిమి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ స్టేడియంలో శివ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు గుండ శ్రీనివాస్, భీషపై సింగ్, ఎడ్ల మధు, యాదవ్ శ్రీను, చంద్రం, రాజేందర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తెలంగాణ రచయితల వేదిక, సాహితీ సోపతి ఆధ్వర్యంలో తెలంగాణచౌక్ లో జరిగిన వేడుకల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్, సీపీ కుమార్, దామరకుంట శంకరయ్య, అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, పెనుగొండ బసవేశ్వర్, యుగేంధర్, మేరుగు ప్రవీణ్, వాసాల రవీందర్, అరుణ్, విలాసాగరం రవీందర్, వేణు, సదాశ్రీ, బూర్ల వెంకటేశ్వర్లు, కందుకూరి అంజయ్య పాల్గొన్నారు. ముకరంపుర పద్మనాయక హాస్టల్లో విద్యార్థినులు హోలీ వేడుకల్లో మునిగి తేలారు. కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జ్యోతీనగర్‌లో అమ్ము స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు, బీజేపీ నాయకురాలు సుజాతారెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు జరిగాయి. అలాగే, జ్యోతీనగర్‌లోని గణేశ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో స్థానికులు హోలీ సంబురాలు జరుపుకొన్నారు. తెలంగాణ చౌక్‌లో ఫొటో, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన హోలీ వేడుకల్లో ఎండీ షుకూర్, దాడి సంపత్‌కుమార్, శైలేందర్ రెడ్డి, కవికుమార్, సుధీర్, సలీమ్, దండు సంపత్, జన్నారం శ్రీనివాస్, ఉదయ్, సుమంత్, రవి, సుధీర్, సదానందం, గీకురు అనిల్, అంజి, రఘు పాల్గొన్నారు. శ్రీపురంలో రాజస్థానీ సేవా సమాజ్, మార్వాడీ యువమంచ్, రాజస్థానీ మహిళా మండల్ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సిక్‌వాడీలోని గురుద్వారా ఎదుట ఖల్సా యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే, ఎస్వీజేసీ జూనియర్ కళాశాలలో బాల బాలికలు హోలీ సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి, విద్యార్థులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌ని క్యాంపు కార్యాలయంలో కలిసి రంగులు పూశారు. ఇక్కడ గోనె శ్రీనివాస్, నంది శ్రీనివాస్, గుగ్గిళ్ల సత్యం, చిటికెన కృష్ణకుమార్, కాండూరి వెంకటేశ్వర్లు ఉన్నారు. టీయూపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి సీహెచ్ వీఎస్ జనార్దన్‌రావుతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఇక్కడ కట్ట రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు, అంబటి వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లులతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకున్నారు. చిన్నారులకు హోలీ పండుగ ప్రాశస్త్యం గురించి వివరించారు. కార్యక్రమంలో అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని కోతిరాంపూర్, ఆదర్శనగర్, లక్ష్మీనగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, తదితర ప్రాంతాల పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో ఘనంగా హోలీ వేడుకలను నిర్వహించారు. పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బూడిద సదాశివ మున్సిపల్ కార్మికులతో కలిసి హోలీ ఆడారు. సంబురాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. హుజూరాబాద్ క్లబ్ వద్ద జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీ కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనగా, 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, 7వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్, 22వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు హోలీ ఆడారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు బల్దియా పాలకవర్గ సభ్యులు, పోస్టాఫీస్ వద్ద పోస్టల్ ఉద్యోగులు, బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ కార్యాలయం వద్ద, వాకర్స్ సభ్యులు క్రీడామైదానంలో హోలీ ఘనంగా నిర్వహించుకున్నారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన హోలీ వేడుకల్లో బల్దియా చైర్మన్ టీ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నాకోటి, కౌన్సిలర్లు, సీఐలు, పోలీసులు, జవాన్లు పాల్గొన్నారు. సైదాపూర్, చిగురుమామిడి మండలకేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు యువకులు, చిన్నారులు, చిన్నా, పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలు ఘనంగా హోలీ సంబురాలు నిర్వహించుకున్నారు. విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు పడకంటి కృష్ణ, సభ్యులు చేపూరి సత్యనారాయణ, కటుకం మల్లికార్జున్, దండె లింగన్న, మోలుమురి రమేశ్, దండె మహేశ్, చల్ల అనూష్, జిట్టా కుమార్, అనుకారి సాయికృష్ణ, రఘు, కొక్కుల కనకయ్య, సిరిపురం శ్రీనివాస్, మోలుమురి రాజేశం, గంగు సంపత్, స్వర్గం కళ్యాణ్, కొత్త సిద్ధార్థ్, పవన్, మనోహర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు. రామడుగు మండలంలో జరిగిన హోలీ సంబురాల్లో యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సందడి చేశారు. వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా చోట్ల ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి , జడ్పీటీసీ మాడవనమాల-సాధవరెడ్డి, వైస్ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు హోలీ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ఉదయం నుంచి చిన్నారులు, పెద్దలు హోలీ పండుగను సంబురంగా జరుపుకొన్నారు. ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్‌గౌడ్ దంపతులకు, మున్సిపల్ రుద్ర రాజు దంపతులకు పలువురు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ మండలం చామనపల్లి గ్రామంలో జరిగిన హోలీ వేడుకల్లో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, గోపాల్‌పూర్‌లో వైస్ ఎంపీపీ వెల్పుల నారాయణ తదితరులు హోలీ వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దుర్శేడ్‌లో సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే చల్మెడ, ప్రతిమ వైద్య కళాలల కళాశాలల వైద్య విద్యార్థులు హోలీ సంబురాలు జరుపుకొన్నారు.

కొత్తపల్లి: మున్సిపల్ చైర్మన్‌కు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

నగరంలో మేయర్ భార్యకు రంగులు పూస్తున్న మహిళలు

నగరంలో హోలీ వేడుకల్లో మేయర్ దంపతులు

హోలీ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్



కొత్తపల్లి: హోలీ వేడుకల్లో ఎంపీపీ దంపతులు, తదితరులు

హుజూరాబాద్‌టౌన్: హోలీ వేడుకల్లో మాజీ ఎంపీ కెప్టెన్ , ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి పట్టణంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

అల్గునూర్ టీఎన్టీవోస్ కాలనీలో హోలీ సంబురాల్లో మహిళలు, చిన్నారులు



డీఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీయూపీఎస్ నాయకులు

జిల్లా కేంద్రంలో హోలీ వేడుకల్లో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లులు

నగరంలోని తెలంగాణ చౌక్ ప్రాంతంలో ..

జిల్లా కేంద్రంలో..

ఘనంగా పుష్కర మహా కుంభాభిషేకం

జమ్మికుంట(హుజూరాబాద్‌టౌన్), మార్చి25: అపర శబరిమలగా పేరుగాంచిన జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం జగద్గురు పుష్పగిరి శంకరాచార్యస్వామి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రాల మధ్య మహా కుంభాభిషేకం నిర్వహించగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్ హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొన్నారు. అనంతరం ఆలయంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్, కమిటీ సభ్యులు ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్, సామల ప్రతాప్‌రెడ్డి, జగదీశ్వర్, అనుమాస రాజేందర్, ముష్కే వీరరాజు, మామిడాల మనోహర్, శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన భక్తులు

ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

పుష్కర మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్న జగద్గురు పుష్పగిరి శంకరాచార్యస్వామి

మాజీ ఉపసర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మేయర్

తిమ్మాపూర్ రూరల్, మార్చి 25: మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్‌పై గ్రామానికి చెందిన కొందరు దాడికి దిగగా, ఆయనను మాజీ మేయర్ రవీందర్ సింగ్ పరామర్శించారు. సోమవారం అనిల్ గౌడ్ నల్లగొండ నరసింహస్వామి దర్శనం చేసుకొని సాయంత్రం 7 గంటలకు మన్నెంపల్లి గ్రామానికి చేరుకున్నారు. బస్టాండ్ చౌరస్తా సమీపంలో గ్రామానికి చెందిన తూముల శ్రీనివాస్ అనిల్ గౌడ్‌తో ఉన్న సాన్నిహిత్యంతో బైకు నిలిపి కోడిగుడ్డుతో కొట్టి హోలీ శుభాకాంక్షలు తెలిపాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న గ్రామానికి చెందిన పార్నంది జగదీశ్, బూడిద శ్రీనివాస్, సంపత్ అనే యువకులు సైతం మరిన్ని కోడిగుడ్లతో పాటు భౌతికంగా తనపై దాడి చేశారని అనిల్ గౌడ్ ఎల్ఎండీ ఎస్ఐ చేరాలకు ఫిర్యాదు చేశారు.

తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో పొన్నం అనిల్ గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ మేయర్ రవీందర్ సింగ్

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి అదనపు లైన్ 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194